ప్రజాశక్తి

శనివారం 21 అక్టోబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

గొర్రెల మందపై దూసుకెళ్లిన బొగ్గు లారీ

వార్త 5లో..

భక్తుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ బస్సులు

వార్త 3లో..

సిపిఎం శాంతి ర్యాలీ

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని, శాంతిని నెలకొల్పే విధంగా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సింగ్ హోటల్ జంక్షన్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ పాలస్తీనా 1914 నుంచి బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి స్వతంత్ర దేశంగా ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఆయిల్ చమురు నిక్షేపాలపై పట్టుసాధించేందుకు ప్రపంచపటంలో లేని ఇజ్రాయిల్‌ను అమెరికా సృష్టించినట్టు తెలిపారు. అనేక సార్లు యుద్ధాలు చేసి పాలస్తీనాను ఆక్రమించుకుంటోందన్నారు. నేడు గాజా ప్రాంతంపై ఇజ్రాయిల్ దాడికి దిగడంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇజ్రాయిల్‌లో పర్యటించి యుద్ధోన్మాదాన్ని మరింత రెచ్చగొట్టే చర్యలకు పూనుకోవడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. భారత దేశం ప్రారంభం నుంచి అలీన విధానానికి కట్టుబడి ఉందని, శాంతిని కోరుకునే దేశం మనదని అన్నారు. పాలస్తీనాపై గతంలో ఇజ్రాయిల్ దాడి చేస్తే మిగతా 2లో..

విశాఖ నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దసరా సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని చెన్నయ్ సెంట్రల్ - భువనేశ్వర్ - చెన్నయ్ సెంట్రల్, చెన్నయ్ సెంట్రల్ - సంత్రాగచ్చి - చెన్నయ్ సెంట్రల్ స్టేషన్ల మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 06073 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - భువనేశ్వర్ స్పెషల్ అక్టోబర్ 23, 30, నవంబర్ 6 తేదీల్లో రాత్రి 23.45 గంటలకు ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు 12.15 గంటలకు విజయనగరం చేరుకుని మరలా 12.17 గంటలకు బయలుదేరి సాయంత్రం 18.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. 06074 భువనేశ్వర్ - ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ స్పెషల్ మిగతా 2లో..

టర్నర్ సత్రానికి భారీ ఆదాయం

వార్త 2లో..

మొదటి పేజీ తరువాయి..

సిపిఎం శాంతి ర్యాలీ

పాలస్తీనాకు మద్దతుగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ నేడు మోడీ ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తూ ఇజ్రాయిల్‌కు అనుకూలంగా ఉండటం దేశానికే ప్రమాదకరమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా ప్రజలకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ధరలు భారీగా పెరిగి ప్రజలపై పెను భారాలు పడతాయన్నారు. మతోన్మాదులు, యుద్ధోన్మాదుల వల్ల ప్రపంచ శాంతికి భంగం కలుగుతుందన్నారు. తక్షణమే యుద్ధం ఆపి శాంతి నెలకొల్పాలని కోరారు. పాలస్తీనాకు మద్దతుగా నిరసనలు తెలియజేసేవారిపై నిర్బంధం ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ, ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి. ఈశ్వరమ్మ, బి.జగన్, కెఎం.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, పి.పైడిరాజు, ఎం.రాంబాబు, బి.వెంకటరావు, నరేంద్రకుమార్, డి.అప్పలరాజు, రాజు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యాన..

కలెక్టరేట్ : యుద్ధం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల నాయకులు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి.జగన్, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.ప్రియాంక మాట్లాడారు. యుద్ధం ఎప్పుడూ ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తుందని, ప్రపంచ శాంతిని కొల్లగొడుతుందని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు, న్యాయవాది పూర్ణిమ, డివైఎఫ్ఐ నాయకులు శ్రావణ్, శరత్, మహేష్, వాసు, గిరిజన సంఘం నాయకులు కోటి పాల్గొన్నారు.

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

అక్టోబర్ 24, 31, నవంబర్ 7 తేదీల్లో రాత్రి 21.00 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మరుసటి రోజు అర్ధరాత్రి 01.47 విజయనగరం చేరుకొని మరలా 01.49 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 15.00 గంటలకు డాక్టర్ ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్‌కు చేరుకుంటుంది.

06071 డాక్టర్ ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ – సంత్రాగచ్చి స్పెషల్ అక్టోబర్ 21, 28, నవంబర్ 4 తేదీల్లో రాత్రి 23.45 గంటలకు ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.15 గంటలకు విజయనగరం చేరుకుని 12.17 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 03.45 గంటలకు సంత్రాగచ్చి చేరుకుంటుంది. 06072 సంత్రాగచ్చి – డాక్టర్ ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ స్పెషల్ అక్టోబర్ 23, 30, నవంబర్ 6 తేదీల్లో సాయంత్రం 5.00 గంటలకు సంత్రాగచ్చి నుంచి బయలుదేరి రాత్రి 19.20 గంటలకు విజయనగరం చేరుకుని మరలా 19:22 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.00 గంటలకు ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్‌కు చేరుకుంటుంది.

కోరాపుట్ - కిరండూల్ మార్గంలో రైలు సేవల పునరుద్ధరణ

కోరాపుట్ కిరండూల్ మార్గంలో రైలు సేవలను పునరుద్ధరించారు. శుక్రవారం విశాఖపట్నం – కిరండూల్ ప్యాసింజర్ స్పెషల్ (08551)ను ఈ మార్గంలో పంపారు. కోచింగ్ రైళ్లను సురక్షితంగా నడిపే క్రమంలో తగు జాగ్రత్తలు చేపట్టారు. పగటి పూట పరిమిత వేగంతో నడిచే 08551 ప్యాసింజర్ స్పెషల్‌ను కిరండూల్ వరకు నడపడానికి ఉన్నతాధికారులు పలు సూచనలు చేశారు. దీనికి ముందు గూడ్స్ రైలును ప్రయోగాత్మకంగా ఈ మార్గంలో నడిపారు. ట్రాఫిక్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇంజినీరింగ్ వంటి వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు రైలు ప్రయాణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో రైలు సేవలను పూర్తిగా పునరుద్ధరించడం, రవాణా కనెక్టివిటీని మెరుగు పరచడంలో ఇది మొదటి అడుగు అని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు.

రుణాల అందజేతలో 'పిరమల్'

ప్రజాశక్తి – కలెక్టరేట్ : పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎన్‌సిడి బ్రాంచ్ ఐ ఇష్యూ ఈ నెల 19 నుంచి ప్రారంభమైందని సంస్థ నిర్వాహకులు నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎన్‌బిఎఫ్‌సి హోల్‌సేల్, రిటైల్ రుణాలను అందించడంలో నిమగ్నమై ఉందన్నారు.

టర్నర్ సత్రానికి భారీ ఆదాయం

ప్రజాశక్తి – కలెక్టరేట్ : నగరంలోని మెయిన్ రోడ్డులో ఉన్న టర్నర్ సత్రానికి మహర్దశ పట్టింది. 30 ఏళ్లుగా ఆదాయార్జనలో వెనుకబడ్డ టర్నర్ సత్రం తన వార్షిక ఆదాయాన్ని రూ.40 లక్షలు నుంచి రూ.75 లక్షల వరకు ఈసారి పెంచుకోగలిగింది. సత్రం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి మీడియాకు తెలిపిన సమాచారం మేరకు సత్రానికి ఆగ్నేయ, వాయువ్య భాగాలలో ఉన్న ఖాళీ స్థలాలు నుంచి ఇదివరలో ఎటువంటి ఆదాయమూ వచ్చేది కాదు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల సహకారంతో చొరవ తీసుకొని ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలను ఇఒ వేలం వేశారు. వాయువ్య భాగం 664 చదరపు గజాల ఖాళీ స్థలానికి రసపూర్ణ ఫుడ్స్ నెలకు రూ.లక్షా 76 వేలు, ఆగ్నేయ భాగంలో ఉన్న 622 చదరపు గజాల ఖాళీ స్థలానికి నెలకు రూ. లక్షా 56 వేలు చెల్లింపుపై దుర్గాప్రసాద్ అనే వ్యక్తి 11 ఏళ్ల లీజుకు హక్కు పొందారు. ఇలా సత్రం ఆదాయం పెరగడంతో పేదలకు విద్య, వైద్యానికి తగు సహకారం అందించే అవకాశం ఏర్పడినట్లు ఇఒ తెలిపారు. సత్రం ఆవరణలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం కూడా కొన్నేళ్లుగా అద్దె చెల్లించకపోవడంతో సత్రం యజమాన్యం కోర్టులో కేసు వేసిందన్నారు.

దీంతో ఈ నెల 10న రెవిన్యూ విభాగం అద్దె బకాయి మొత్తం రూ.10 లక్షలను సత్రానికి జమచేసినట్లు తెలిపారు. సత్రం ఆవరణలో ఉన్న దేవాదాయశాఖ డిసి, ఎసి కార్యాలయాలు, కల్యాణ మండపం అద్దెలు కూడా జమ అవడంతో ఆదాయం పెరిగిందన్నారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డుల పంపిణీ

జర్నలిస్టుల హెల్త్ కార్డులతో కలెక్టర్ మల్లికార్జున తదితరులు

ప్రజాశక్తి – కలెక్టరేట్ : అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శుక్రవారం హెల్త్ కార్డులు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న 172 మందికి ఇప్పటి వరకూ జిల్లా యంత్రాంగమే పూర్తి నగదు చెల్లించి కార్డులు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇది వరకు నిర్వహించినట్లుగానే అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు మరొక్కసారి డయాగ్నోస్టిక్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు చేయిస్తామని తెలిపారు. మిగిలిన వారికి త్వరలోనే కార్డులు అందజేస్తామన్నారు. హెల్త్ కార్డుల కోసం దరఖాస్తుల సమర్పణ, నగదు చెల్లింపు ఇతర విషయాల్లో ఏమైనా సందేహాలుంటే కిశోర్‌ను 8008656504, లావణ్యను 8143504193 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి.మణిరామ్, కమిటీ సభ్యులు కెజి.రాఘవరెడ్డి, బాపూరావు, అనురాధ, ఎం.చిట్టిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మోహన లక్ష్మి పాల్గొన్నారు.

అలాగే కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో నాలుగో విడత జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. 31 మంది జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం తెలుపుతూ కమిటీ నిర్ణయం తీసుకుంది.

శర్మను అభినందిస్తున్న అధికారులు

కామన్వెల్త్ మాస్టర్ ఛాంపియన్ షిప్‌కు శర్మ

ఎంవిపి.కాలనీ : నవంబర్ 15 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో జరగనున్న కామన్వెల్త్ మాస్టర్ ఛాంపియన్ షిప్‌కు డాక్టర్ డివిఎస్‌వై.శర్మ ఆటగానిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎల్ఐసి విశాఖ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శారద ప్రసాద్ దాస్, మేనేజర్ పర్సనల్ కె.భగవాన్‌ప్రసాద్ తమ కార్యాలయంలో ఆయన్ని సత్కరించారు. శర్మ ఎల్ఐసి విశాఖపట్నం డివిజనల్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. పలు జాతీయ ఛాంపియన్‌షిప్‌లలో కూడా పాల్గొంటున్నారు. ఆయన ఎల్ఐసి స్పోర్ట్స్ ప్రమోషనల్ బోర్డ్ మెంబర్‌గానూ, టేబుల్ టెన్నిస్ బ్లూ బ్యాడ్జ్ ఇంటర్నేషనల్ అంపైర్‌గానూ, ఆసియా ఛాంపియన్‌షిప్, వరల్డ్ ఛాంపియన్‌షిప్, శాఫ్ గేమ్స్, కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు అంపైర్‌గా వ్యవహరించారు.

ఇళ్ల స్థలాలు కేటాయించరూ..

ప్రజాశక్తి – కలెక్టరేట్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయమై విశాఖ అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు శుక్రవారం కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునను కలిశారు. సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సొసైటీ గౌరవాధ్యక్షులు కెజి.రాఘవేందర్ రెడ్డి, జనార్ధన్ రావు, అధ్యక్షులు బి.రవికాంత్ బృందం తమ సొసైటీ ద్వారా రిజిస్టర్ అయిన అక్రిడిటెడ్ జర్నలిస్టుల వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ ఏడాది అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుల వివరాలు, 2006 నుంచి 2022 వరకు వివిధ సంవత్సరాల్లో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల వివరాలను తెలియజేశారు. సుమారు 18 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ మల్లికార్జున సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయాన్ని తీసుకెళ్తానన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో హౌసింగ్ సొసైటీ సలహాదారులు పి.సత్య నారాయణ, డి.రవికుమార్, కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్, ఉపాధ్యక్షులు కొయిలాడ పరుశ రాం, కె.మురళీకృష్ణ రెడ్డి, సహాయ కార్యదర్శి కె.అనురాధ, ఎం.చిట్టిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్ ఉన్నారు.

IN THE COURT OF THE CHAIRAMAN M.A.C.T. FAMILY COURT-CUM-III ADDITIONAL DISTRICT JUDGE:
AT: NALGONDA
O.P.NO. 103 OF 2019

Between:
Palsa Biksham. ...Petitioner.
AND
M/s Diwakar Road Lines & others ...Respondents.

To,
1.Gunturu Lakshmipathi Raju
S/o Lakshmi Raju @ Lachi Raju.
R/o H.No.4-90, Mangavaram village, Nakkapally Mandal, Vishakhapatnam District.

Take notice that the petitioner has filed the above O.P. Under Section 166 Read with Section 140 of the M.V.Act.1988 for grant of compensation against you and another. The said case is posted to 30-10-2023 for your appearance.

Hence you are hereby directed to appear in person or through Advocate before the court on 30-10-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

(BY ORDER OF THE COURT)
MODDU SRINIVASA REDDY, B.A.,LL.B.,
Advocate, Nalgonda,
Cell: 9440363753
Nethajinagar,
NALGONDA-508 001

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE
AT: VISAKHAPATNAM
I.A.587/2022 in O.S.205/2015

Between:
Chebolu Bhaskar Kumar ...Petitioner/Plaintiff
And:
Betha Suseela (died) and others ...Respondents/Defendants

Summons/Notices to Respondents 2 & 3/Proposed Defendants 2 & 3:

R-2: Betha Prathyusha, D/o. Gopal, Hindu, aged about 44 years, R/at Sri Sampath Satya Sai Hospital, Bhavanam Street, Yellamanchili, Visakhapatnam.
R-3: Betha Praneetha, D/o. Gopal, Hindu, aged about 42 years, Rest-do-

Please take notice that the above petition I.A.587/2022 is filed to condone the delay 150 days in filing the application to implead you as the legal representative of deceased sole Defendant i.e. Betha Suseela and the same stands posted to **30-10-2023** for your notice and appearance. You are hereby directed to appear on **30-10-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
KVV LAW FIRM
(K.V. VISWANATH & Co.)
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE
AT: VISAKHAPATNAM
I.A.588/2022 in O.S.205/2015

Between:
Chebolu Bhaskar Kumar ...Petitioner/Plaintiff
And:
Betha Suseela (died) and others ...Respondents/Defendants

Summons/Notices to Respondents 2 & 3/Proposed Defendants 2 & 3:

R-2: Betha Prathyusha, D/o. Gopal, Hindu, aged about 44 years, R/at Sri Sampath Satya Sai Hospital, Bhavanam Street, Yellamanchili, Visakhapatnam.
R-3: Betha Praneetha, D/o. Gopal,Hindu, aged about 42 years, Rest-do-

Please take notice that the above petition, I.A.588/2022 filed to set aside the abatement of suit against the deceased sole Defendant and to implead you as the legal representative of deceased sole defendant i.e. Betha Suseela and the same stands posted to **30-10-2023** for your notice and appearance. You are hereby directed to appear on **30-10-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
KVV LAW FIRM
(K.V. VISWANATH & Co.)
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE
AT: VISAKHAPATNAM
I.A.589/2022 in O.S.205/2015

Between:
Chebolu Bhaskar Kumar ...Petitioner/Plaintiff
And:
Betha Suseela (died) and others ...Respondents/Defendants

Summons/Notices to Respondents 2 & 3/Proposed Defendants 2 & 3:

R-2: Betha Prathyusha, D/o. Gopal, Hindu, aged about 44 years, R/at Sri Sampath Satya Sai Hospital, Bhavanam Street, Yellamanchili, Visakhapatnam.
R-3: Betha Praneetha, D/o. Gopal, Hindu, aged about 42 years, Rest-do-

Please take notice that the above petition I.A.589/2022 is filed to implead you as the legal representatives of deceased sole Defendant i.e. Betha Suseela and the same stands posted to **30-10-2023** for your notice and appearance. You are hereby directed to appear on **30-10-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
KVV LAW FIRM
(K.V. VISWANATH & Co.)
Advocates, Visakhapatnam

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భీమునిపట్నం
E.P.No.8 / 2023 in O.S. 15 / 2020

డిక్రీ: కొయ్యరాము వెంకటరమణ . . . D.Hr / Plaintiff
అండ్: కొల్లి వెంకటమాధవి . . . J.Dr / Defendant

నోటీసు
(Under Order 21 Rule 64 of CPC ప్రకారము)

To
JDr/Defendant : కొల్లి వెంకట మాధవి, భర్త స్వామినాయుడు, డో.నెం.2-17, బీడుదిబ్బ, కొత్తమూలకుద్దు గ్రామము, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం.

పైన వివరించిన D.Hr మీపై మీ యొక్క ఆస్తి కోర్టు ద్వారా వేలం వేసి, అతని బాకీ రాబట్టే నిమిత్తం ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి. మీ యొక్క హాజరునిమిత్తం **తే: 16-11-2023దినకు** పై కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున ఆదినమున **ఉదయం గం.10-30 నిలకు** మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పైన వివరించిన కోర్టుతో హాజరుఅయ్యి మీకు గల ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షము నందు పై ఇ.పి. తీర్మానము చేయబడునని తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
MKS ASSOCIATES
M.K. VENKATESH M.K. SRINIVAS
M.KAUSHIK Advocates,
Visakhapatnam. Cell : 9866668494

చంద్రబాబును విమర్శించే స్థాయి లేదు!

మంత్రి అమర్‌పై బివి.రామ్ మండిపాటు

మాట్లాడుతున్న బివి.రామ్

ప్రజాశక్తి -తగరపువలస :టిడిపి అధినేత చంద్రబాబును గానీ, అతని కుటుంబాన్నిగానీ విమర్శించేస్థాయి మంత్రి అమర్‌నాథ్‌కు లేదని తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ హెచ్చరించారు.

శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, అమర్‌నాథ్‌కు రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం అన్న సంగతిని మర్చిపోరాదని సూచించారు. చంద్రబాబు కుటుంబాన్ని నాన్ రెసిడెంట్ ఆంధ్రా అంటూ మంత్రి అమర్ సంబోధించడాన్ని ఖండించారు. పదేళ్ల పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందన్న విషయం మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. సొంతశాఖపై పట్టులేని మంత్రి, ఇతర విషయాలపై వ్యాఖ్యలు చేస్తూ ఉనికి కాపాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

సమావేశంలో టిడిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శులు బోడేపూడి దొరబాబు, చిలకా నరసింగరావు, ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు పాల్గొన్నారు

420 మందికి పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం: సమగ్ర భూసర్వే అనంతరం పట్టాల పంపిణీతో రైతుల్లో ఉన్న అపోహలు తొలగిపోయాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల కాంపెక్స్‌లో తహశీల్దార్ కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో 420మంది రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్వేపైనా, పట్టాల పంపిణీపైనే రైతుల్లో అపోహలు ఉండేవని, ఇపుడు పట్టాలు పంపిణీతో పక్కా భూహక్కుపత్రాలు అందడంతోపాటు భవిష్యత్‌లో ఎటువంటి వివాదాలకు ఆస్కారముండదన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, వైస్ ఎంపిపిలు మంజుభార్గవి, రాజేశ్వరి, బంగారప్పడు, సూరప్పడు, ఆదిబాబు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసాలు

అరిలోవలో శ్రీవిజేత స్కూల్ ఆధ్వర్యాన అక్షరాభ్యాసాలు

ప్రజాశక్తి- పెందుర్తి :చినముషిడివాడలోని శారదాపీఠం ప్రాంగణంలో శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి పూజలు, సామూహిక అక్షరాభ్యాసాలకు విశేష స్పందన లభించింది. శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో 784 మంది పిల్లలు సామూహిక అక్షరాభ్యాసాల్లోను, 432మంది విద్యార్థులు సరస్వతీ పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో వారంతా మేధావులు పెరగాలని, పిల్లల్లో విజ్ఞానం నిండి నిబిడీకృతమై భవిష్యత్ బంగారుమయం కావాలని ఆకాంక్షించారు. పూజల్లో పాల్గొన్న పిల్లలకు పుస్తకాలను, పెన్నులను శారదాపీఠం బహుకరించింది.

ఆరిలోవ :సరస్వతీ పూజ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరిలోవ టిఐసి పాయింట్ వద్ద గల శ్రీవిజేత స్కూలు ఆధ్వర్యంలో బుధవారంఉచిత సామూహిక అక్షరాభ్యాసానికి విశేష స్పందన లభించింది. పాఠశాల అధినేత వైసి.రాజు ఆధ్వర్యంలో ఆరిలోవ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన అధికసంఖ్యలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాలలో చేర్పించిన విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పలక, బలపం అందజేసారు.

భక్తుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ బస్సులు

సింహాచలం దేవస్థానం పాలకమండలి నిర్ణయం

82 అంశాలపై చర్చ : నాలుగు మినహా అన్నీ ఆమోదం

మాట్లాడుతున్న చైర్మన్ అశోక్ గజపతిరాజు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాచలంలో కొండపైకి భక్తుల సౌకర్యార్థం పర్యావరణ హితమైన ఎలక్ట్రికల్ బస్సులు నడపాలని దేవస్థానం పాలకమండలి సమావేశంలో నిర్వహించారు. ఈ మేరకు గోశాల వద్ద ఎలక్ట్రిక్ బస్ ట్రయల్ రన్‌కూడా నిర్వహించారు. శుక్రవారం నూతన గోశాల వద్ద ఆలయ పాలకమండలి సమావేశం ట్రస్ట్‌బోర్డు చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు అధ్యక్షతన, ఆలయ ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలుఅంశాలపై వాడీవేడి చర్చ జరిగింది. ఆలయ అబివృద్ధిలో తమ పాత్ర ఉండేవిధంగా చూడాలని ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు కోరారు. అన్నీ తాత్కాలిక పనులను చేపడుతున్నారని శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టాలని సమావేశంలో చైర్మన్, అధికారులు దృష్టికి తెచ్చారు. జగదాంబ జంక్షన్ వద్ద సింహాచలం దేవస్థానానికి చెందిన కల్యాణమండపాన్ని ఖాళీ చేయించాలని సూచించారు.సింహాద్రి అప్పన్న ఆలయంలో పాటు ఉపాలయాల అభివృద్ధిపైనా, అలాగే దేవస్థానానికి రావాల్సిన బకాయిలపై దృబుష్టి సారించాలని అధికారులను కోరారు. దేవస్థానానికి హుండీ, ఇతర మార్గాల్లో వస్తున్న ఆదాయాన్నంతా అభివృద్ధి పనులకు పూర్తిగా ఖర్చుచేయడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కరోనా వంటి విపత్తుల పరిస్థితుల్లో ఉద్యోగుల జీతాలు ఇవ్వడానికి ఇబ్బంది పడాల్సి వచ్చిందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని కొంత ఆదాయాన్ని నిల్వ ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా 82 అంశాలపై చర్చ జరగ్గా, నాలుగు మినహా 78 అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలిపింది.కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సంపంగి శ్రీనివాసరావు, దినేష్‌రాజ్, సువ్వాడ శ్రీదేవి, రాజేశ్వరి, ప్రత్యేక ఆహ్వానితులు దేవస్థానం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు

విద్యుత్‌శాఖ తీరుపై సభ్యుల ఆగ్రహం

పద్మనాభం మండల సమావేశం

ప్రజాశక్తి - పద్మనాభం : వెంకటాపురంలో లారీ ఢీకొని ఐదు నెలల క్రితం శిథిలమైన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించాలని విన్నవించినా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోలేదని రేవిడి ఎంపిటిసి సూరప్పడు మండల సమావేశంలో ప్రశ్నించారు. విద్యుత్ సబ్‌ఇంజినీరు రమేష్‌కు ఫిర్యాదు చేశామని, అయినా స్పందన లేదని మండిపడ్డారు. మరో రెండు పంచాయతీల అధికారులు కూడా సబ్ ఇంజినీరు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాంబాబు అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఎమ్మెల్యేముత్తంశెట్ట శ్రీనివాసరావు పాల్గొన్నారు. అజెండా ప్రకారం సంబంధిత శాఖ అధికారులు మాట్లాడుతుండగా, విద్యుత్‌శాఖపై సమీక్షలో సబ్‌ఇంజినీరు రమేష్ పనితీరుపై పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై వివరణ కోరిన ఎమ్మెల్యే ఆయనపై మండిపడ్డారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అనంతరం వివిధ శాఖలవారీ సమీక్ష మొక్కుబడిగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆర్‌బికె కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లను నెలరోజుల్లోగా పూర్తిచేయాలని, జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు మంజుభార్గవి, ఇ.రాజేశ్వరి జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, ఎంపిడిఒ ఎం.విజయ్ కుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ పి.రాధ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నసమారాధనలు

ఆనందపురం : మండలంలోని లోడగలవాని పాలెంలో దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన మూడు వేలమందికి అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పంచకర్ల డాక్టర్ సందీప్, సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపిటిసి రౌతు శ్యామల వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పాండ్రంకి అప్పారావు, పినింటి రమణ, వైస్ ఎంపి. పాండ్రంకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ, బిఆర్‌బి. నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దపాలెం గ్రామంలో వెయ్యిమందికి అన్నసమారాధన నిర్వహించారు. వ్యాపారవేత్త చిన్న సత్యనారాయణ, మరుపిల్ల శ్రీను, మరిపెల్ల జ్ఞానేశ్వరరావు తిరుమలేష్, పాల్గొన్నారు

మధురవాడ : ఎండాడ దుర్గాలమ్మ ఆలయ ప్రాంగణంలో శాఖరి బ్రదర్స్, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామంలో ఎంపిపి రాంబాబు ఆధ్వర్యంలో నాలుగు వేలమందికి అన్నసమారాధన నిర్వహించారు. భీమిలి వైసిపి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, సర్పంచ్ బి.సన్యాసమ్మ ఉన్నారు.

కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం గ్రామంలోని శతకం పట్టు రామకోవులు వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసెట్టి రామకోటి (వెల్డింగ్), బొడ్డు బుల్లిబాబు (రైస్ మిల్లు), బాలు బోయిన సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దాడి ఎరుకునాయుడు, రాజి శ్రీనివాసరావు, రాజి మోదీ నాయుడు, జనసేన పార్టీ నాయకులు కుంచ అంజిబాబు, ఎంపీటీసీ ఏటుకూరు రాజేష్, కుంచ నాగేశ్వరరావు, సుమారు 3 వేలమంది పాల్గొన్నారు.

ఎయులో గుంటూరు శేషేంద్రశర్మ జయంతి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎయు తెలుగు విభాగం, సంగీత నృత్య శాఖ, సమైక్య భారతి, విశాఖ రచయితల సంఘం సంయుక్తాధ్వర్యంలో గుంటూరు శేషేంద్ర శర్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత శేషేంద్రశర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్య నిపుణులు, విశాఖ రసజ్ఞ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.రఘురామారావు మాట్లాడారు. శేషేంద్ర శర్మ కవిత్వం అమోఘమైనదన్నారు. కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయ ఆంగ్ల విశ్రాంతాచార్యులు ఆచార్య ప్రయాగ సుబ్రహ్మణ్యం, తెలుగు ఆచార్యులు డాక్టర్ ఎ.సీతారత్నం, డాక్టర్ ఎ.ఈశ్వరమ్మ, ఆచార్య బూసి వెంకటస్వామి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : అప్పు తీర్చుటకు బ్యాంకులో తగినంత సొమ్ములేకుండా చెక్ ఇచ్చిన కేసులో నేరాభియోగం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం ఏడవ ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదుదారీ తరుపు న్యాయవాది బండి ప్రభాకరరావు చెప్పిన వివరాలివి. విశాఖపట్నంలోని ద్వారకానగర్‌కు చెందిన న్యాయవాది సింహాద్రి సాయిజీరావు తన అవసరాల నిమిత్తం 2018లో సింహాద్రి నుండి రూ.పది లక్షల అప్పు తీసుకుని ప్రామిసరీ నోటు రాసిచ్చాడు. అప్పు సొమ్మును తిరిగి ఇవ్వమని పదేపదే ఫిర్యాదుదారు ఒత్తిడి చేయడంతో చివరికి 2021లో కార్పొరేషన్ బ్యాంకు, ద్వారకానగర్ బ్రాంచ్ అకౌంట్ నుండి తీసుకునేలారూ.పది లక్షలకు చెక్కు ఫిర్యాదుదారుకు ఇచ్చారు. దాన్ని పిటిషనర్ బ్యాంకు ఖాతాలో వేయగా తిరస్కరించారు. విషయాన్ని నిందితుడికి చెప్పినా స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం న్యాయమూర్తి ఈ మేరకు తీర్పునిచ్చారు.

వడ్డీతో సొమ్ము చెల్లింపునకు ఆదేశం

-వినియోగదారుల న్యాయస్థానం తీర్పు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : వినియోగదారునికి సేవా లోపం కలిగించిన కేసులో అదనంగా చెల్లించిన సొమ్మును తొమ్మిది శాతం వడ్డీతో ఆరు నెలల్లో చెల్లించాలని నగరంలోని వినియోగదారుల మండలి-2 న్యాయమూర్తి గేదెల వెంకటేశ్వరి తీర్పునిచ్చారు. కోర్టు ఖర్చులు కింద మరో రూ.పది వేలు చెల్లించాలని ఆదేశించారు.ఫిర్యాదీదారు తరపున సీనియర్ న్యాయవాది ఆదిరెడ్డి శ్రీధర్ కేసు దాఖలు చేశారు. వివరాలివి.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో ఉంటున్న ఫిర్యాది నౌపడ నాగభూషణరావు గతంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో డిప్యూటీ ఇంజనీర్‌గా పనిచేసేవారు.2013 అక్టోబర్ ఐదున విశాఖలోని పలు ప్రాంతాల్లో ఇంటి స్థలాలు, నిర్మాణంలో ఉన్న ఇళ్లను విక్రయించడానికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఒక ప్రకటన జారీ చేసింది. సంస్థ ప్రకటన మేరకు నాగభూషణరావు ఒక దరఖాస్తు చేసుకున్నారు. లాటరీ పద్ధతిలో నాగభూషణం పేరు ఎంపిక కావడంతో పరదేశిపాలెం దగ్గరలోని ఎంఐజి ఇంటిని ఇవ్వడానికి గహ నిర్మాణ సంస్థ అంగీకరించింది.నాగభూషణం దఫాలుగా కార్యాలయానికి చెల్లించాల్సిన రూ.23,లక్షలతో పాటు అదనంగా రూ.1,13,805 చెల్లించారు. గడువు ముగిసినా, ఇంటినిగానీ స్థలాన్నిగానీ కేటాయించలేదు. దీంతో పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగితే, చివరకు 195 ప్లాట్ ఖాళీ స్థలాన్ని కేటాయించారు. అయితే కొన్ని నెలలు గడిచిన తర్వాత ఇంటి నిర్మాణం సాధ్యం కాదని గృహ నిర్మాణ సంస్థ చేతులెత్తేసింది. కనీస వసతులు రోడ్లు, విద్యుత్తు, కాంపౌండ్ వాల్ కూడా నిర్మించలేదు. హద్దులు కేటాయించలేదు. దీనిపై బాధితుడు కోర్టును ఆశ్రయించగా, వినియోగదారుడు అదనంగా చెల్లించిన రూ.1,13,805, నష్ట నష్టపరిహారం కింద రూ.4 లక్షలను, కోర్టు ఖర్చుల కింద మరో రూ.పదివేలను ఆరు నెలల్లో వాపసు చేయాలని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి 21 డాక్యుమెంట్లను పరిశీలించారు.

పొలంబడిలో సస్యరక్షణపై అవగాహన

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని బోని గ్రామంలో ఉత్తమ పంటయాజమాన్య పద్ధతులపై పొలంబడి నిర్వహించారు. భీమిలి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బొడ్డేపల్లి విజయప్రసాద్, ఎఒ సిహెచ్.సంధ్యరత్నప్రభ పాల్గొని, క్షేత్రస్థాయిలో వరిపంటపొలాలను పరిశీలించారు అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. వరిపైర్లకు సుడిదోమ, పొడతెగులు ఆశించినట్లు గుర్తించామని, వాటి నివారణకు అవసరమైన క్రిమిసంహారక మందులు పిచికారీ, సస్యరక్షణపై సూచనలు చేశారు. విఎఎ దిలీప్‌పాల్గొన్నారు .

అమరావతి కాలనీలో 'ఫ్రైడే డ్రైడే'

ప్రజాశక్తి-పిఎం పాలెం: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఆరోవార్డు అమరావతి కాలనీలో డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు శుక్రవారం కాలనీలో ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డు వైసిపి అధ్యక్షులు బొట్ట అప్పలరాజు మాట్లాడుతూ, వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ అవసరమని, దీనికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో గుంటుబోయిన సంజీవ్, కురిటి లోహిత్, నాగమణి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్

ఉద్యోగుల సమస్యలు వింటున్న డిఆర్‌ఒ మోహన్‌కుమార్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తన ఛాంబర్‌లో ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. 12 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు వాహనాలకు

ప్రత్యేక రోడ్డు నిర్మించాలని వినతి

కార్పొరేటర్లకు వినతిపత్రం ఇస్తున్న వార్డు ప్రతినిధులు

ప్రజాశక్తి- గాజువాక : ఆదానీ గంగవరం పోర్టుకు వచ్చిపోయే భారీ వాహనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వారి కోసం వేరేగా ప్రత్యేక రోడ్డు నిర్మించాలని వార్డు నివాస నాయకులు త్రినాథ స్వామి, కిరీటం తదితరులు కోరారు. ఈ మేరకు శుక్రవారం గాజువాక జోన్ పరిధిలోని పలువురు కార్పొరేటర్లను కలిసి వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. 64,70, 71, 72, 73, 74,78 వార్డుల కార్పొరేటర్లు దల్లి గోవింద్, పల్లా శ్రీనివాసరావు, రాజాన రామారావు, ఎజె.స్టాలిన్, గంధం శ్రీను, రామచంద్ర, పులి రూస్సీభాయి, డాక్టర్ బి.గంగారావులకు వినతిపత్రాలను అందజేశారు. కార్పొరేటర్లను కలిసి వినతిపత్రాలను అందజేసిన వారిలో విఒజి తరపున ఎస్.విశ్వనాథరావు, వైస్ ప్రెసిడెంట్ జివిఎస్ఎన్. రాజు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి ఎస్‌వికె.పరశు రాం, వార్డునివాస్ నుంచి కిరీటం, గురప్పు, శ్రీనగర్ ఆర్‌డబ్ల్యుఎ దువ్వాడ అప్పారావు, కష్ణ దేవరాయ ఆర్‌డబ్ల్యుఎ నుంచి సలాది వెంకటరావు పాల్గొన్నారు.

రొమ్ము కేన్సర్‌పై అవగాహన

అవగాహన ర్యాలీలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి-మధురవాడ, : బ్రెస్ట్ కేన్సర్ అవగాహన మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మధురవాడ స్వతంత్రనగర్‌లో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విప్రో మద్దతుతో కుశాల్ ప్రాజెక్ట్ కింద వాసవ్య మహిళా మండలి మహిళలకు రొమ్ము స్వీయపరీక్ష పద్ధతులను వివరించారు. ఆడపిల్లలకు తప్పకుండా ఏడాదికి ఒకసారి కేన్సర్ పరీక్షలు చేయించడం, జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవడం అవసరమన్నారు. మహిళల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వాసవ్య మహిళా మండలి సభ్యులకు సూచించారు.కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కోఆర్డినేటర్ కెవి పార్వతి, ఎస్ఎల్ఎఫ్ ఆర్‌పి లావణ్య, మహిళా పోలీసు రాధిక పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

పౌరసరఫరాల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జెసి

జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్

ప్రజాశక్తి - గాజువాక : అధికారులు, ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ సూచించారు. శుక్రవారం గాజువాక కణితిరోడ్డులో పునర్నిర్మించిన ఎఎస్‌ఒ సర్కిల్-3 కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,కార్యాలయంలో మౌలిక సదుపాయాలు లేక సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, మరమ్మతులకు మున్సిపల్ నిధులు మంజూరుకు కృషిచేశారని, కార్యాలయాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. డిఎస్‌ఒ జి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌ఒ కృష్ణ, తహశీల్దార్, కార్పొరేటర్లు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

అలిగి, ఆగ్రహించిన గాజువాక ఎమ్మెల్యే

ఎఎస్‌ఒ కార్యాలయం ప్రారంభోత్సవానికి తనను పిలిచి, వచ్చేలోగానే జాయింట్ కలెక్టర్‌తో ప్రారంభింపజేసిన అధికారుల తీరుపై గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ వచ్చిన విషయం తనకు చెప్పరా అంటూ డిఎస్‌ఒ, ఎఎస్‌ఒలపై మండిపడ్డారు. ప్రజాప్రతినిధి అయిన ఎమ్మెల్యేకు ఇచ్చిన గౌరవం, ప్రొటోకాల్ ఇదేనా ప్రశ్నించారు. కార్యాలయం లోపల ఛాంబర్ ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ, అన్నీ అయ్యాక ఏం చేసేదంటూ అలిగి, అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే వెళ్లిపోయిన తర్వాత ఎఎస్‌ఒ కృష్ణపై డిఎస్‌ఒ మండిపడ్డారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటే, దీన్ని పక్కనబెట్టి డీలర్లతో ఇపుడే ఏం మాట్లాడుతున్నావని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అలిగి వెళ్లిపోవడానికి స్థానిక అధికారుల నిర్లక్ష్యవైఖరే కారణమని వైసిపి నేత పేరం రామకృష్ణారెడ్డితోపాటు, స్థానిక కార్పొరేటర్ ఇమ్రాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన తనకే సమాచారం ఇవ్వలేదని వారు మండిపడ్డారు.

పౌరసరఫరాల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

హామీల అమలుకు పారిశుధ్య కార్మికుల ఆందోళన

నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఎన్నికలకు ముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జోనల్ జనరల్ సెక్రెటరీ జెఆర్. నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం మూడో జోన్ పరిధిలోని 22వ వార్డు పారిశుధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా నాయుడు మాట్లాడుతూ, కార్మికుల హెల్త్ అలవెన్స్ బకాయి, మిస్సింగ్ అవుతున్న కార్మికుల వేతనాల చెల్లింపు, ఆప్కాస్ ద్వారా వేతన చెల్లింపులో వస్తున్న సమస్యల పరిష్కారం, హామీ మేరకు పారిశుధ్య కార్మికుల రెగ్యులరైజేషన్, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు సేఫ్టీ పరికరాలు, రెయిన్ కోట్లు ఇవ్వడంతోపాటు అనారోగ్యం బారిన పడిన కార్మికుల స్థానంలో వారి వారసుల పేర్లు మార్పు చేయాలని, వార్డు కార్యాలయాల వద్ద మహిళా కార్మికులకు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

గీతంలో ఘనంగా కూచిపూడి దినోత్సవం

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి- మధురవాడ : ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో నృత్యప్రదర్శనలు అలరించాయి. ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి, కళారత్న ఎబి.బాలకొండలరావు మాట్లాడుతూ, కూచిపూడి నృత్యానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తేవడంలో వెంపటి చినసత్యం కృషి మరువలేనిదన్నారు. తెలుగు నేలపై పుట్టిన కూచిపూడి నృత్య రీతి ఎందరో కళాకారులను తయారు చేసి, భారతీయ సంప్రదాయాల పరిరక్షణ, యువతలో ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడిందన్నారు. సాధ్యపడుతుందన్నారు. విశాఖలో కూచిపూడి కళాక్షేత్రం ఏర్పాటులో డాక్టర్ ఎంవివిఎస్..మూర్తి కృషి చేశారని, ప్రస్తుతం గీతం విశ్వవిద్యాలయం ప్రత్యేక విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.

గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ, గీతంలో చేరిన ప్రతి విద్యార్థి ఆసక్తి కొనసాగించేలా నృత్య సంగీతం విభాగాలను బలోపేతం చేశామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ కె.చిన్నయసూరి మాట్లాడుతూ సంప్రదాయ నృత్య, సంగీత రూపాలతో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్య సూత్రాలు ముడిపడి ఉన్నాయన్నారు. గీతంలో వివిధ కోర్సులు అభ్యసించే విద్యార్థులు తమ స్కూల్ ద్వారా సంగీతం, నృత్యంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. డాక్టర్ కె.మాల్యాద పర్యవేక్షణలో గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం విద్యార్థులు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. డాక్టర్ నిఖిత శ్రీవల్లి గాత్ర సహకారం, ఆనంద శ్రీహరి మృదంగ సహకారం అందించారు. నృత్య ప్రదర్శన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సర్టిఫికేట్‌లను అందజేశారు.అనంతరం కళారత్న ఎబి.బాలకొండలరావును గీతం వైస్ ఛాన్స్‌లర్ సన్మానించారు.

నృత్య ప్రదర్శనలో గీతం విద్యార్థినులు

భరోసానిచ్చిన వారికే బాసట

పాత పింఛను పునరుద్ధరణకు యుటిఎఫ్ దీక్ష

దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న ఉప్పాడ రాము

ప్రజాశక్తి -తగరపువలస: సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఒపిఎస్ అమలుకు తక్షణ చర్యలు తీసుకోకుంటే ఉద్యోగ, ఉపాధ్యాయుల, ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎస్ సబ్‌కమిటీ కన్వీనర్ ఉప్పాడ రాము మాట్లాడుతూ పాత పింఛనువిధానాన్ని అమలు చేస్తామని ప్రకటించి, అమలు చేస్తామని భరోసా కల్పించిన రాజకీయ పార్టీలకే వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, ఊడికల రాంబాబు, బోని రవి శంకర్, ఇమంది రమేష్ పాల్గొన్నారు

యుటిఎఫ్ వితరణ

ఎంఇఒలకు మానిటర్ ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి- గాజువాక: మండల విద్యాశాఖ కార్యాలయానికి యుటిఎఫ్ గాజువాక మండలశాఖ ఆధ్వర్యంలో రూ.4500 విలువ చేసే మానిటర్‌ను శుక్రవారం అందజేశారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒలు బి. విశ్వనాథం, సునీతలకు యుటిఎఫ్ ప్రతినిధులు దీన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంఇఒలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సబ్బారావు నూకరాజు, సీనియర్ నాయకులు రిజ్వాన్, ఎన్.శ్రీనివాసరాజు, ఎండి.అబ్దుల్‌హక్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సంతోష్, బుజ్జి, యాస్మిన్ పాల్గొన్నారు.

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

నృత్యప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు

ప్రజాశక్తి-పిఎం పాలెం: మధురవాడ శిల్పారామంలో దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దర్పణ నాట్య అకాడమీ కళాకారులు శాస్త్రీయ జానపద నృత్యాలు ప్రదర్శించారు. ఇందులో భాగంగా మహ గణపతిం, శ్రీ విఘ్నరాజం భజే, చక్కని తల్లికి, అష్టలక్ష్మి, లింగాష్టకం, నవ దుర్గలు, వేయి నామాల వాడు, మహా కనకదుర్గ, అమ్మ భవాని, దండాలు దండాలు గేయాలకు నృత్యప్రదర్శన చేశారు. బి.లక్ష్మీదేవి నృత్య దర్శకత్వంలో కళాకారులు గీతశ్రీ, శ్రీనిధి, కుందన సత్య, మహాలక్ష్మి, స్వరూప, సాహస, అనన్య, అనీషా, అనూహ్య, రోషిని, లోకేశ్వరి, దేవి ప్రియ, రమ్యశ్రీ, స్వాతి మిత్ర, రేష్మ కోమలి, లాస్య, ఆశ్రిత కుమారి, శ్రీ లిఖితి, నేహ, లక్ష్మీ సహస్ర, దీప్తి, బిందుమాధవి, కుసుమ భవాని, వర్షిణి, శ్రీసత్య, గంగాసింధు, రమాప్రియ, శ్రీలక్ష్మి, గౌరీప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను అలరించాయి. శిల్పారామం పరిపాలనాధికారి టి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

గొర్రెల మందపై దూసుకెళ్లిన బొగ్గు లారీ

- 32 జీవాలు అక్కడికక్కడే మృతి
- మరో 15 గొర్రెలకు విరిగిన కాళ్లు
- రూ. 5 లక్షలకు పైగా నష్టం
- లబోదిబోమంటున్న బాధితులు
- బొగ్గు లారీలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్

ప్రజాశక్తి - పరవాడ

మండల కేంద్రం పరవాడ తహశీల్దారు కార్యాలయం సమీపంలో చెత్త నుండి సంపద కేంద్రం ఎదురుగా శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో గొర్రెలు మందపై అతివేగంగా బొగ్గు లారీ దూసుకెళ్లడంతో 32 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 15 గొర్రెలకు కాళ్లు విరిగిపోయాయి. బాధితుల కథనం ప్రకారం... వెకువ జామున 4 గంటల సమయంలో అచ్యుతాపురం నుండి లంకెలపాలెం వైపు సుమారు 700 గొర్రెల మందను తోలుకొని పెంపకందారులు వెళుతున్నారు. ఆ సమయంలో వెనుక నుండి బొగ్గు లారీ అతివేగంగా, నిర్లక్ష్యంతో గొర్రెల మందపైకి దూసుకొచ్చి గొర్రెలను తొక్కించుకుంటూ వెళ్లిపోయింది. వెంటనే గొర్రెల కాపరులు బొగ్గు లారీని ఆపడానికి ప్రయత్నం చేయగా, ఆ లారీ డ్రైవర్ వారిని కూడా తొక్కించే విధంగా బెదిరించి లారీని ఆపకుండా వెళ్లిపోయాడు.

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలానికి చెందిన ఉట్టిపులుసు శ్రీను, పత్రి గోవిందు, వారాది నర్శింహమూర్తి, వారాది సత్తిబాబు, వారాది రాము, పత్రి అప్పన్న తదితర గొర్రెల పెంపకందారులు ప్రతి ఏటా వర్ష కాలంలో ఈ ప్రాంతానికి వారి గొర్రెలు తోలుకొని వచ్చి మేపుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. ఇదే విధంగా ఈ సంవత్సరం కూడా ఈ ప్రాంతానికి వచ్చి తిరుగు ప్రయాణంతో వెళుండగా, ఈ ఘటన జరిగింది. సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ ఘటనపై గొర్రెల మేకల సహకార సొసైటీ జిల్లా చైర్మన్ గంట శ్రీరామ్, జిల్లా వైస్ చైర్మన్ సబ్బి శ్రీనివాసరావు ఆధ్వర్యాన బాధిత కుటుంబం నుండి పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత గొర్రెల కాపరులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని, బొగ్గు లారీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ విషయం తెలుసుకున్న పరవాడ గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మనుసులను కూడా ఇదే విధంగా బొగ్గు లారీలు తొక్కుకుంటూ పోతాయేమోనని భయపడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ఆర్.నాయుడు వెకువ జామున 5 గంటలకు సంఘటనా స్థలానికి వెళ్లి గొర్రెల కాపరులను పరామర్శించారు. లారీ యజమానులపై చర్యలు తీసుకోవాలని, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గొర్రెల మృతదేహాల వద్ద నిరసన తెలుపుతున్న బాధితులు, స్థానికులు, సిఐటియు నేతలు

గొర్రెల కాపరులకు న్యాయం చేయాలని నిరసన

గొర్రెల కాపరులకు న్యాయం చేయాలని, బొగ్గు లారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బొగ్గు లారీలు అధిక వేగంతో ప్రయాణించడంతో ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. మూగజీవుల ప్రాణాలను బలి తీసుకున్న బొగ్గు లారీ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు కాపర్లు, స్థానికులు పాల్గొన్నారు.

లా వర్సిటీ వీసీ సూర్యప్రకాషరావును సత్కరిస్తున్న దృశ్యం

లా వర్సిటీ వీసీకి సత్కారం

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య దాసరి సూర్య ప్రకాషరావును ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, న్యాయ శాస్త్రంలో విశేషమైన ప్రతిభ కలిగిన ఆచార్య సూర్య ప్రకాశరావును డిఎస్ఎన్ఎల్‌యు వైస్ చాన్సలర్‌గా నియమించడం ప్రతిభకు పట్టం కట్టినట్టు అయిందని తెలిపారు. భవిష్యత్తులో డిఎస్ఎన్ఎల్‌యును దేశంలోనే ఉన్నత విశ్వవిద్యాలయంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు ఇండుగుబిల్లి దేముడుబాబు, రాజేటి బసవ కృష్ణమూర్తి, ఎస్‌వి రాజారెడ్డి, సుబిద్ది శ్రీరామ్, కంటమరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రాజెక్టు రీజినల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్ లచ్చన్న పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా ప్రకతి వ్యవసాయ విభాగం కార్యాలయంలో శుక్రవారం లచ్చన్న అధ్యక్షతన నెలవారి పురోగతి గురించి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఆఫీసర్ ప్రకాష్‌రావు పాల్గొని సిబ్బంది పనితీరు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహణ సమీక్ష చేశారు. సిబ్బంది తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

బిఎస్‌పి ఆధ్వర్యాన ర్యాలీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : బహుజన్ సమాజ్ పార్టీ మాడుగుల నియోజవర్గం అభ్యర్థి, హైకోర్టు సీనియర్ లాయర్ కరణం తిరుపతి రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురె చిన్నారావు, పరవాడ అప్పారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు, ఆదిపత్య కులాల్లో పేదలను ఒక్క బహుజన్ సమాజ్ పార్టీయే తప్ప ఇంకే పార్టీ కాపాడదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు మల్ల అప్పలస్వామి, జి.సన్యాసి నాయుడు, కే అప్పలరాజు, సుహాసిని, బోను కృష్ణ, చెట్టి ప్రభాకర్, గంగరాజు, జడ్డి రంజన్ కుమార్, నందికోళ్ల అప్పారావు, సవరాల రమేష్, నోల్లి తాతారావు, కొరమాటి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతకు దసరా శోభ

గొర్రెలు, మేకలు, నాటు కోళ్లకు గిరాకీ

సంతకు పెద్ద సంఖ్యలో వచ్చిన గొర్రెలు, మేకలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురంలో శుక్రవారం జరిగిన వారపు సంతకు దసరా శోభ సంతరించుకుంది. దసరా పండగ సందర్భంగా ఈ సంతలో గొర్రెలు, మేకలు, నాటు కోళ్లకు మంచి గిరాకీ ఏర్పడింది. వేలాది సంఖ్యలో గొర్రెలు, మేకలు నాటు కోళ్ల విక్రయాలు జరిగాయి. సంత సందర్భంగా విశాఖపట్టణం, గాజువాక, స్టీల్ ప్లాంట్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు, కార్మిక, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రత్యేక వాహనాల్లో వచ్చి గొర్రెలు మేకలు, కోళ్ళు కొనుగోలు చేశారు. శుక్రవారం నాటి వ్యాపారం సుమారు అరకోటి రూపాయలకు పైనే ఉంటుందని అంటున్నారు. గొర్రెలు మేకలను, నాటు కోళ్లను అచ్చుతాపురం, రాంబిల్లి తదితర మండలాలకు చెందిన రైతులు సంతలో విక్రయించటానికి తీసుకొచ్చారు. దసరా నేపథ్యంలో ధరలు ఎక్కువగా పలికాయి. ఒక్కొక్క గొర్రె సైజు, బరువు, కొమ్ములు వాడిని బట్టి రూ.10వేలు నుంచి రూ.25 వేలు వరకు ధరలు పలుకాయి. నాటు కోడి వెయ్యి రూపాయల మొదలు పెట్టుకుని 3000 రూపాయల వరకు విక్రయాలు జరిగాయి.

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని గిరిజన గ్రామాలైన కొత్తూరు రోడ్డు నుండి చిన్న కోరాడ పెద్ద కోరాడలో 800 మీటర్ల పొడవైన సిసి రోడ్డును, వంతువానిపాలెం గ్రామంలోని సీసీ రింగ్ రోడ్డును ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ దొమ్మంగి బోడమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెగుళ్ల పట్ల వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఖరీఫ్‌లో వరి సాగు చేస్తున్న రైతులు తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పంటను పరిశీలించాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో శుక్రవారం తెగులు చూపిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు పాము పొడ తెగులు, అగ్గి తెగులు ఉన్నాయన్నారు. పొలంలో ఎటువంటి తెగుళ్ల ఉన్నాయో తమను సంప్రదిస్తే వాటికి సరిపడా మందులు తెలియజేస్తామన్నారు. పాము పొడ తెగులు ఉన్న పంటకు ఎక్సాకాంజెల్400 గ్రాములు సుమారు15 ట్యాంకులకు నీటిలో కలిపి ఒక ఎకరానికి వరి పంట మొదలు తడిచే వరకు పిచికారీ చేయాలని సూచించారు. అగ్గి తెగులు ఉన్న వరి పంటకు ట్రై సైక్లోజోన్ అనే మందును ఎకరానికి 120 గ్రాములు, ఎం.45. మందు ఎకరానికి 250 గ్రాములు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పొలము ఆకుల చిగుర్లు ఎర్రగా ఉంటే ఎకరా కి25 కేజీలు పటాస్ 20 కేజీలు యూరియా కలిపి చల్లాలన్నారు. కార్యక్రమంలో చౌడువాడ సచివాలయం వ్యవసాయ సహాయకురాలు ఎం. రామంజలి, రైతులు పాల్గొన్నారు.

వరి పొలాన్ని పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి సోమశేఖర్

నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం పివి.రమణ

పజాశక్తి- మునగపాక రూరల్

నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం కీర్తిశేషులు పివి.రమణ అని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, టిడిపి నాయకులు దాడి ముసలి నాయుడు అన్నారు. పివి.రమణ 104వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక విద్యుత్ సెక్షన్ ఆఫీస్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమీందారీ కుటుంబంలో పుట్టిన రమణ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి పోరాటాల బాట పట్టారని తెలిపారు. నాడు కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించిన కాలంలో నిద్రాహారాలు మానివేసి అజ్ఞాతంలోకి వెళ్లి కూడా తనదైన శైలిలో ఉద్యమాన్ని నడిపారన్నారు. గ్రామ మున్సబ్‌గా, సర్పంచ్‌గా, సహకార సంఘ అధ్యక్షునిగా, శాసనసభ్యులుగా, శాసనమండలి సభ్యునిగా, ఆర్ఇసిఎస్ చైర్మన్‌గా పలు పదవులు చేపట్టారని గుర్తు చేశారు. తన సొంత ఆస్తులను త్యాగం చేసిన రమణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చంనాయుడు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు ఆడారి దేవకీరావు, జనసేన నాయకులు ఆడారి శ్రీకాంత్, టిడిపి నాయకులు కోయిలాడ వెంకటే, పెంటకోట విజయ్, బిజెపి నాయకులు బద్దం సూర్య నారాయణ, వెలగా కోటేశ్వరరావు, రమణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పివి.రమణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో సేవలు మెరుగుపరచండి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రిలో మౌళిక వసతులు కల్పించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి సిపిఎం నాయకులు డిఆర్‌ఓ దయానిధికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం అనకాపల్లి మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ మాట్లాడుతూ 250 పడకలతో జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినా, అందుకు తగ్గట్టు వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించలేదన్నారు. పాముకాట్లు, విషపదార్థాలు, లిక్విడ్స్ తీసుకున్న రోగులకు వైద్యం అందించలేక విశాఖ కెజిహెచ్‌కు రిఫర్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో కొంత మంది సిబ్బంది విశాఖ కెజిహెచ్‌కు వెళ్ళాలని రోగులను బెదిరించి వారిని ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారని విమర్శించారు. 46 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, 23 మంది, 66 మంది వుండాల్సిన నర్సింగ్ సిబ్బంది కేవలం 29 మంది మాత్రమే వున్నారని తెలిపారు. పారిశుద్య కార్మికులు తగినంత మందిలేరన్నారు. వారందరినీ నియమించాలని కోరారు. గర్భిణులకు ఆసుపత్రిలో టెస్టులు చేయాల్సి ఉండగా, లేవని వారిని ప్రైవేట్ ల్యాబ్స్‌కు పంపుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం తరువాత సాధారణ రోగులకు వైద్య పరీక్షలు చేయడం లేదన్నారు. ల్యాబ్ 24 గంటలకు అందుబాటులో వుంచాలని డిమాండ్ చేశారు. సిటీ స్కాన్ 2019లో మరమ్మతులకు గురైనా దానిని నేటికీ దానిని అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. కీలక విభాగాలైనా గుండె, కిడ్నీ, మెదడు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వంటి విభాగాలకు అసలు వైద్యులే లేరని తెలిపారు. బెడ్స్ సరిపోక ఒక్కో బెడ్‌పై ఇద్దరు రోగులను వుంచుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు లేకపోయినా వైద్యం అందించవల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులపై వుందని,



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పై సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనువాసరావు, ఆర్.శంకరరావు, నాయకులు ఎ.బాలకృష్ణ, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

82వ వార్డులో జివిఎంసి కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి : మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ వర్మ శుక్రవారం అనకాపల్లి జోన్ పరిధిలోని 82వ వార్డు 13వ సచివాలయం పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత వార్డు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పట్టణ శ్మశానవాటిక, ఉద్యానవనాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ గ్రౌండ్లో స్థానికులు ప్రతి రోజు వాకింగ్ చేస్తున్నందున వారి నడకకు వీలుగా వాకింగ్ ట్రాక్‌తో పాటు అన్ని విధాలుగా ఆధునికీకరించి, అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, 84వ వార్డు ఇంఛార్జి కోరుకొండ రాఘవ, జోనల్ కమిషనర్ వెంకటరమణ, పార్టీ నాయకులు గైపూరి రాజు, కోన ఉమ, తాటికొండ జీవన్, మొగలపల్లి సుబ్బారావు, కారుకుండి కన్నబాబు, కూండ్రపు సత్తిబాబు పాల్గొన్నారు.

ముగిసిన ఆహ్వాన నాటికోత్సవాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం కనకదుర్గ అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో శ్రీగౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో కర్రి రమేష్ జ్ఞాపకార్థం కర్రి సన్యాసినాయుడు ఆర్థిక సహాయంతో ఈనెల 15 నుంచి నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు గురువారం రాత్రి ఘనంగా ముగిశాయి. గుంటూరు అభినయ ఆర్ట్స్ వారు ఇంద్రప్రస్థం నాటికను ప్రదర్శించారు. ఈ నాటకంలో తండ్రి సర్వేశ్వరరావు పాత్రధారి ఎన్ రవీంద్ర రెడ్డి అద్భుతంగా నటించారు. సందర్భంగా నటీనటులను రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి, ప్రముఖ నటులు దర్శకులు గుణ నిర్ణీత దేవి, రెడ్డి రామకోటేశ్వరరావు, నటులు చలసాని కృష్ణ ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, కేయం నాయుడు తదితరులు ఘనంగా సత్కరించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి బుచ్చయ్యపేట : విద్యాశాఖలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు, సిఆర్‌టిలు, ఐఆర్టీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, రెగ్యులర్ చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు పలువురు సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్ వెంకట్రావు మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతుల పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు

23న కలెక్టరేట్ స్పందన రద్దు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 23వ తేదీ సోమవారం విజయ దశమి నేపథ్యంలో ప్రభుత్వ సెలవు దినం ప్రకటించిందని, ఈ కారణంగా, ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలో ఉండదని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు.

కనీస వేతనాలు అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా గ్రామీణ నీటిపారుదల విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కలిగించాలని ఆర్డబ్ల్యుఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓ దయానిధికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం త్రినాధరావు, కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఆర్డబ్ల్యుఎస్ సిపిడబ్ల్యు స్కీంలోని పంప్ అండ్ వాల్వ్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు వాచమేన్‌గా పనిచేస్తున్న వారు రూ.3000 నుంచి 8 వేల రూపాయల వేతనంతో బతుకులు ఈడుస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనం, టెండర్ కొటేషన్‌లోని వేతనాల్ని కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదని, నీటి సరఫరా విభాగ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయకపోతే భవిష్యత్తులో జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని నాగులపల్లి, మెలిపాక గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఎలమంచిలి శాసనసభ్యులు యువి.రమణమూర్తి రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు. సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చంనాయుడు, ఆయా గ్రామాల సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ కంఠం స్థలాల అమ్మకం ఆపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి

దేవరాపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామ కంఠం స్థలాలు యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయని, వెంటనే ఆ అమ్మకాలు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేవరాపల్లిలో గ్రామకంఠం అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు తప్ప నిలవరించే చర్యలు చేపట్టడం లేదన్నారు. గతంలో కొబ్బరితోట, డంపింగ్ యార్డు స్థలాలను అన్యాక్రాంతం చేసి అమ్మకాలు చేపట్టినప్పుడు సిపిఎం అడ్డుకోవడంతో నేడు ఆ డంపింగ్ యార్డు స్థలంలో సచివాలయం, కొబ్బరితోట స్థలంలో హెల్త్ సబ్ సెంటర్, రైతు భరోసా కేంద్రం నిర్మించారని గుర్తు చేశారు. తాజాగా లక్షలాది రూపాయల విలువైన పాత డంపింగ్ యార్డు స్థలాన్ని చదును చేసి అమ్మకానికి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఇళ్ల స్థలాల పేరు చెప్పి పేదల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేశారని, వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు చూపించి గ్రామకంఠాలను అన్యాక్రాంతం చేయడానికి సిద్ధం చేశారని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి సొంతమండలం కావడంతో ఆయన అండదండలతో ఇటువంటి బరితెగింపునకు పూనుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని గ్రామకంఠాలు అమ్మకాలు ఆపాలని, అమ్మకానికి అధిపతి ఎవరో నిగ్గు తెల్చాలని వెంకన్న డిమాండ్ చేశారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జి పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని కొత్తూరు పంచాయతీలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జిని ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి శుక్రవారం పరిశీలించారు. ఈ పంచాయతీ పరిధి దేవి నగర్, మూలపేట నందు వర్షాలకు కూలిపోయిన బ్రిడ్జిలు, శారదా నగర్‌లో ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఎట్టకేలకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి పరిష్కరించారు. ఎంపీ నిధులను నుండి 20 లక్షల రూపాయలు బ్రిడ్జి నిర్మాణానికి, 30 లక్షల రూపాయలు డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేసి పనులు పూర్తి చేయించారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జిలను, డ్రైనేజీలను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి భీశెట్టి జగన్, గ్రామ సర్పంచ్, మండల ఏఈ, స్థానిక వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'బాబుతో నేను'

కరపత్రాలు చూపుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా, టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి -కశింకోట

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు జిల్లాలోని పలు చోట్ల బాబుతో నేను కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కశింకోట మండలం బయ్యవరంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ బాబుతో నేను కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, పెంటకోట రాము, షేక్ బాబర్, సిద్ధిరెడ్డి సూర్యనారాయణ, మజ్జి నిరంజన్ కుమార్, జనసేన నాయకులు బలిజి చంటి పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని, కూండ్రం గ్రామంలో శుక్రవారం బాబుతో నేను కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ పాల్గొని ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరవాడ : జివిఎంసి 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం, అశోక్ నగర్‌లో బాబుతో నేను కార్యక్రమంలో శుక్రవారం ఆ వార్డు కార్పొరేటర్ ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మచ్చ శివకుమార్, కరణం అప్పారావు, వెంకునాయుడు మాస్టారు, శివ భవాని పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో గురువారం రాత్రి చంద్రబాబుతో నేను సైతం కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గండి రవి కుమార్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, భరిణికాన బాబూరావు, బోకం నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ కుట్రపూరితమైనదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ శుక్రవారం జగదాంబ జంక్షన్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలు మోకాళ్లపై కూర్చొని, నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని ఎ.భీమవరం గ్రామంలో జనసేన పార్టీ నియోజవర్గ నాయకులు రాయపు రెడ్డి కృష్ణ సమకూర్చిన వాలీబాల్ కిట్లను ఆ పార్టీ మండల నాయకులు కుంచ అంజిబాబు చేతుల మీదుగా గ్రామ యువతకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ క్రీడలు శారీర దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని, యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మారపరెడ్డి శివ, మల్లు నాయుడు, అప్పారావు, అర్జునరావు, ధనంజయ్, శివకుమార్, అనిల్, కిషోర్, పవన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా ఎక్కువ గౌరవ వేతనం ఇస్తానని వచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్ నిలబెట్టుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా వేతనాలు పెంపుదల కోసం జరుగుతున్న ఆందోళనలను ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని ఉక్కు పాదంతో అణచివేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వేతనాలు పెంచి పని భారం తగ్గించాలని లక్ష్మణ కోరారు. కార్యక్రమంలో వియ్యపు రమణ పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలతో ఇష్టాగోష్టి

ప్రజాశక్తి-చోడవరం

గ్రామాల్లో వైసిపి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. మండలంలోని గజపతినగరం గ్రామంలో కార్యకర్తలతో శుక్రవారం ఆయన ఇష్టాగోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ వివిధ రూపాల్లో సంక్షేమ కార్యక్రమాలు అందించిందని, దీంతో వైసిపి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంగా ఉన్నారని, వాటిని ఓట్లు రూపంలో మలుచుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొడ్డేటి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, స్థానిక సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, హిస్టరీ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ తంగుడు పిల్లి జగ్గారావు, వైసిపి నాయకులు పతివాడ అప్పారావు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ పంచాయతీరాజ్ అధికారులతో శుక్రవారం రివ్యూ నిర్వహించారు. ఇప్పటివరకు పంచాయతీరాజ్ ద్వారా జరిగిన డ్రైనేజీ, రోడ్లు, భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు జరిగాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ జి.ప్రసాద్, ఎంపీడీవో ఎస్‌డి శ్యామ్‌సుందర్, మండల ఇంజనీరు శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

వైవి సుబ్బారెడ్డి సాక్షిగా

వైసిపిలో బయటపడ్డ విభేదాలు

మాట్లాడుతున్న వైవి సుబ్బారెడ్డి

-ఎమ్మెల్యే గణేష్, సన్యాసిపాత్రుడుల మధ్య కుదరని సయోధ్య

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: స్థానిక వైసిపి వర్గ విభేదాలు వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి సాక్షిగా బయటపడ్డాయి. స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి వై వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఆయన సాక్షిగా ఎమ్మెల్యే గణేష్, చింతకాయల సన్యాసి పాత్రుడుల మధ్య విభేదాలు బయట పడ్డాయి. కొన్ని నెలలుగా ఎడమొహం పెడమొహంగా ఉన్న ఎమ్మెల్యే గణేష్, సన్యాసిపాత్రుడులను వై.వి సుబ్బారెడ్డి కలిపే ప్రయత్నం చేశారని తెలిసింది. సోమవారం ఉమ్మడి విశాఖ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రిని ఈ ఇద్దరు నేతలు విడివిడిగా కలిసారు. ఆ తర్వాత వీరిద్దరిని కూర్చోబెట్టి మాట్లాడాలని ముఖ్యమంత్రి, సుబ్బారెడ్డికి సూచించినట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం సాయంత్రమే పార్టీ కార్యాలయంలో ఇద్దరితోనూ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఇద్దరూ కలిసి నియోజక వర్గంలో పర్యటించాలని, అసంతృప్తిగా ఉన్న నేతలను కలుపుకుపోవాలని సుబ్బారెడ్డి సూచించారు. చింతకాయల సన్యాసిపాత్రుడుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని సుబ్బారెడ్డి చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఎంఎల్ఏ అభ్యర్థిగా ఉమాశంకర్ గణేష్ బరిలోకి దిగడం ఖాయమని నిర్ధారణ అయింది. ఇద్దరినీ కలిపి ఎందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ విభేదాలు భగ్గు మంటున్నాయి. జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, సన్యాసి పాత్రుడు సమావేశంలో విడివిడిగానే కలియతిరిగారు. స్టేడియం పై ముందుగా వైయస్సార్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన నివాళులర్పించే సమయంలో కనీసం సన్యాసిపాత్రుడును పిలవకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు మాట్లాడినప్పటికీ చింతకాయల సన్యాసి పాత్రుడు మాట్లాడే సమయంలో ఒక్క నిమిషం మాత్రమే మాట్లాడాలని కొన్నిసార్లు మైక్ ద్వారా తెలియజేయడంతో ఆయన కేవలం 52 సెకండ్లు మాత్రమే మాట్లాడారు. సుబ్బారెడ్డి అంతంత మాత్రంగానే సన్యాసి పాత్రుడకు అవకాశాన్ని కల్పించక పోవడం ఆలోచనకు గురిచేసింది.

ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, కులాలు, వర్గాలు చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికలకు వార్డు కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సత్యవతి, పార్టీ అధ్యక్షుడు బోడ్డేడ ప్రసాద్, నవరత్నాల కన్వీనర్ నారాయణమూర్తి, మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్ బుల్లి దొర, వైసీపీ నాయకులు చింతకాయల సన్యాసి ప్రాత్రుడు, చిటికెల బాస్కర నాయుడ పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలిస్తున్న అప్పలరాజు

నక్కపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లిని కరువు మండలం గా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలో కాగిత గ్రామంలో రైతులతో కలిసి ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, రైతులు వరి పంట వేయడానికి ఎకరానికి 30 వేల నుండి 35 వేల రూపాయల వరకు ఖర్చు చేశారని, వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.మండలంలో ఖరీఫ్ సీజన్ కు 5,125 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా కేవలం 1,219 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారన్నారు. వర్షపాత లోటు కారణంగా పూర్తిస్థాయిలో నాట్లు పడలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పి.వీరబాబు, అప్పారావు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నక్కపల్లి:వైసిపి సభ్యత్వానికి ఇటీవల రాజీనామా చేసిన ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువూరి రామ సూర్యనా రాయణ రాజు (పెంకుల రాజు)తో పాటు పలువురు టిడిపిలోకి చేరారు. అడ్డు రోడ్డులో టిడిపి కార్యాల యంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. పెంకుల రాజుతోపాటు వెదుళ్ళపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు, ఉప సర్పంచ్ దేశెట్టి భాస్కరరావుతో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి ,పార్టీలోకి అనిత ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అబద్ధం, జానకి శ్రీను, జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొండబాబు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిత

పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని ఉపమాక గ్రామంలో దుర్గాదేవి ఆలయంలో భక్తులు పోటెత్తారు. దసరా నవరాత్రుల ఉత్సవాల భాగంగా శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దుర్గాదేవిని దర్శించుకున్నారు. అర్చకులు మహేష్ భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొప్పిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు

వైభవంగా బోనాల సంబరం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని సిహెచ్ లక్ష్మీపురంలో గురు భవానీలు, భవాని దీక్షాపరుల ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గాదేవి బోనాల సంబరం వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు శిరస్సుపై అమ్మవారి బోనాలను ఉంచి గ్రామ తిరువీధుల్లో ఊరేగించారు. దుర్గమ్మ ఆలయంలో బోనాలు సమర్పించారు.

రామాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో 30 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రామాలయానికి శంకుస్థాపన పనులు శుక్రవారం ప్రారంభమ య్యాయి. దేవాదాయ శాఖ నిధులు రూ.24 లక్షలు, గ్రామస్తుల సహకారం ఆరు లక్షలతో నిర్మాణం ప్రారంభిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు తరలి వచ్చారు.

చేపడుతున్న కాలువ పనులు

కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో కొడవటిపూడి గ్రామంలో ప్రధాన రహదారికి అనుకొని రూ.20 లక్షలతో సైడ్ కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన నిధులతో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు స్థానిక సర్పంచ్ అప్పారావు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు తెలిపారు. కాలువ లేకపోవడంతో గ్రామస్తుల వాడుక నీరు, వర్షపు నీరు రోడ్లపై ప్రవహించేది. ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. కాలువ నిర్మాణం పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు వైద్యం

పరీక్షలు చేయించుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు అన్నారు. శుక్రవారం కైలాసపట్నం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అరుణశ్రీ వైద్య శిబిరాన్ని సందర్శించారు. సుమారు 250 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, సర్పంచ్ నూక రత్నం, ఎంపీటీసీ సభ్యులు వెంకటరమణ, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మండలంలోని నాగులపల్లి-2, మెలిపాక సచివాలయాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఎలమంచిలి శాసనసభ్యులు యువి.రమణమూర్తి రాజు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు. సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, తహసీల్దార్ బి.సత్యనారాయణ, ఎంపీడీవో బి.రమేష్ నాయుడు, వైసిసి నాయకులు కొటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, దొమ్మంగి బోడెమ్మ, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి వైద్యాధికారి లలిత పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలో భోగాపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి. రమణమూర్తిరాజు సందర్శించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు కుమార్ వర్మ, సర్పంచ్ లాలం లక్ష్మి పైడికొండ, కోన బుజ్జి, జెడ్పిటిసి సభ్యుడు లాలం రాంబాబు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని గొలగాంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపిపి గొర్లి సూరిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, ఈఓపిఆర్డి ధర్మారావు, సర్పంచులు సాలాపురెడ్డి నాగ నరసింహారావు, పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని కణమాం గ్రామంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 426 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ప్రోగ్రాం ప్రత్యేక అధికారి పద్మ, ఎంపిడిఓ లవరాజు, పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రమేష్, సర్పంచ్ ఆబోతు అప్పలరాము, ఎంపిటిసి కృష్ణ, వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, నాయకులు పినిశెట్టి సింహాచలంనాయుడు, ఎర్ర అప్పలనాయుడు, గీతల దేముడు పాల్గొన్నారు

682వ రోజుకు మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి -నక్కపల్లి:హెటిరో డ్రగ్స్ కొత్తగా వేస్తున్న పైప్‌లైన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. పైపులైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత ధర్నా 682 వ రోజుకు చేరింది.మత్స్యకారులు చేపట్టిన ధర్నాలో శుక్రవారం అప్పలరాజు పాల్గొని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంపెనీ వ్యర్థ రసాయన జలాలు సముద్రంలోకి వదలడంతో మత్స్య సంపద నశించి గత 15 ఏళ్లుగా మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వేట సాగక పోవడంతో వలసలు పోతున్నారని ఆవేదన వెలి బుచ్చారు. ఎక్కడైనా పరిశ్రమలు వస్తే ఆ ప్రాంతం అంతా అభివృద్ధి అవుతుందని అందరూ ఆశిస్తారని, ఇక్కడ హెటిరో డ్రగ్స్ కంపెనీ ఏర్పాటు చేసిన దగ్గర నుండి మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు అనేక రకాల రోగాల బారినపడి అనేక మంది మరణిస్తున్నారని తెలిపారు. ఇంతటి నష్టానికి కారణమైన హెటిరో డ్రగ్స్ కంపెనీ రెండో పైపులైను వేయడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని, అవసరం అయితే ప్రాణాలైనా అర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ.సోమేశ్వరరావు, పి.రమణ, ఎం.బైరాగిరాజు, ఎం.శివాజీ, బి. నూకరాజు, ఎం.బాపూజీ, కె.కాశీ, కె.రాజు, కె.భూలోక, తదితరులు పాల్గొన్నారు.

చదువుతున్న విద్యార్థులు

గ్రంథాలయంలో పుస్తక పఠనం

ప్రజాశక్తి-గొలుగొండ: స్థానిక శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల శిక్షణ శిబిరం సందర్భంగా శుక్రవారం గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ:చోద్యం గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గ అమ్మవారి ఆలయం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయశాఖ, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు, గ్రామస్థుల సహకారంతో ఆలయం నిర్మించారు. అనంతరం బొందల రాజు, బొందల నూకరత్నం దంపతుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, వైస్ ఎంపిపి ఆదినారాయణ, లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్, తాండవ మత్స్యకార సొసైటీ అధ్యక్షులు నక్కా రమణ పాల్గొన్నారు.

చేప పిల్లలను విడిచి పెడుతున్న అధికారులు, నాయకులు

పాలగెడ్డ రిజర్వాయర్‌లోకి చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలోని పాలగెడ్డ రిజర్వాయర్లో పిఎంఎంఎస్‌వై పథకం కింద చేప పిల్లలను విడిచి పెట్టారు. శుక్రవారం మాడుగుల గ్రామంలో పాలగడ్డ రిజర్వాయర్ నీటిలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 4,400 ఫింగర్ లింగ్స్ (80మి) చేప పిల్లలను ఎంపీడీవో మీనా కుమారి, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథ శ్రీనివాసరావు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ పథకం ద్వారా విలువైన మత్స్య సంపదను కాపాడుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

కేంద్ర విశ్వవిద్యాలయానికి

గాం గంటందొర, గాం మల్లుదొర పేర్లు పెట్టాలి

అల్లూరి నందన వనంలో నిరసన దీక్ష

దీక్ష చేపడుతున్న వీరభద్రరావు, కుటుంబీకులు

ప్రజాశక్తి-గొలుగొండ:కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయానికి స్వతంత్ర సమరయోధులు గాం గంటందొర, గాం మల్లు దొర పేర్లు పెట్టక పోతే ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమవుతామని అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘం అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం మండలంలో ఏఎల్ పురం అల్లూరి నందన వనంలో ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పడాల వీరభద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయానికి సమ్మక్క సారక్క పేర్లు పెట్టారని, అదేవిధంగా ఇక్కడ కూడా స్వతంత్ర సమరయోధులు పేర్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అల్లూరి అనుచరులుగా ఉండి స్వతంత్ర ఉద్యమంలో అనేక పోరాటాలు చేశారని ఆయనన్నారు. గాం మల్లు దొర విశాఖపట్నం నుండి మొట్టమొదటిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యారని ఆయన వాక్చాతుర్యం చూసి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభినందించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర మాట్లాడుతూ, గత పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు అల్లూరి జయంతికి వర్ధంతి వచ్చి 66 లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పి నేటికీ ఒక పైసా కూడా విడుదల చేయలేదన్నారు. జిసిసి మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ నేత దుచ్చరి చిట్టిబాబు మాట్లాడుతూ, రెండు జిల్లాలకు మధ్యలో ఉన్న అల్లూరి నందనవనం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం మహిళా అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దొరబాబు, గాం గంటన్నర, మల్లు దొర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

- ఎంపిడిఒకు సిఐటియు వినతి

ప్రజాశక్తి- మాడుగుల: పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండల సిఐటియు నాయకుడు ఇరట నర్సింహమూర్తి తెలిపారు. మాడుగులలో శుక్రవారం పంచాయితీ పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్స్, ఎలక్ట్రిషన్ల పాత బకాయిలను చెల్లించాలని ఎంపీడీవో పి. యస్. వి.యల్. మీనా కుమారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ, మాడుగుల మండలంలో గ్రామ పంచా యతీలలో పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఎలక్ట్రిషన్లు అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారని, వీరికి నెలల తరబడి జీతాలు ఇవ్వక పోవడంతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ విధానం రద్దు చేసి ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చినా అమలు కా లేదన్నారు. పంచాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులకు నిమిత్తం వాడుకోవడంతో నిధులు లేక కార్మికుల జీతాలు ఇవ్వలేదన్నారు. కార్మికులకు సబ్బులు, నూనె, తువాళ్లు, ఏకరూప దుస్తులు, బూట్లు, చీపుర్లు, గ్లౌజులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నరసింహమూర్తి

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం

- పెద్ద ఎత్తున తరలివచ్చిన రోగులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జి.అవంతి పాల్గొని మహిళల సమస్యలను తెలుసుకుని, రోగాల గురించి విశదీకరించి అవసరమైన మహిళలకు వైద్యం అందించారు. ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు తేజ వినోద్ చర్మ సంబంధిత వ్యాధిగ్రస్తులను పరీక్షించారు. కీళ్లు, సుగర్, పిల్లలు, కంటి వైద్యులు కూడా పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. మందులను అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ద్వారా అవసరమైన వారికి అందజేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం బాధ్యులు వివిఎస్.పద్మనాభరాజు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ప్రతినెలా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి తోడ్పడుతోందని, ప్రజలకు వ్యాధులపైనా, చికిత్సలపైనా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. తాజాగా నిర్వహించిన క్యాంపునకు 500 మంది రోగులు తరలివచ్చి వైద్య సేవలు పొందారన్నారు. అనంతరం తాము ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు.

ఆందోళన చేపడుతున్న రైతులు

బిల్లులు చెల్లించాలని..

మినీ గోకులం రైతుల ఆందోళన

ప్రజాశక్తి -కోటవురట్ల: గత ప్రభుత్వంలో ప్రవేశ పట్టిన మినీ గోకులం పశువుల షెడ్ల బిల్లులు చెల్లించాలని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద రాజుపేట గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. మినీ గోకులం షెడ్లు నిర్మించి ఎనిమిది సంవత్సరాలు పూర్తయినా నేటికీ ప్రభుత్వం బిల్లును చెల్లించకపోవడం తగదన్నారు. తక్షణమే బిల్లులు చెల్లించి రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.